1

నవతెలంగాణ


మెదక్

గురువారం | 27 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com



‘రాంకీ’ లాభాల కోసం జవహర్ నగర్ బలి





- చుట్టూ 15 కిలో మీటర్లు దుర్గంధపు వాసన
- 10 కిలో మీటర్ల వరకు భూగర్భ జలాలు కలుషితం
- దెబ్బతిన్న వ్యవసాయం, చేపలు, జీవాల పెంపకం
- వ్యాధులు ప్రబలి పదేళ్ల జీవిత కాలాన్ని కోల్పోతున్న వైనం
- ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్ పెడితే గుమ్మడిదల మండలమూ అంతే
- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన సీపీఎం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్‌లో పొగయ్యే చెత్తను 'రాంకీ సంస్థ' సేకరిస్తుంది. చిన్న ఆటోలు, ట్రాలీల ద్వారా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను రాంకీ సంస్థకు చెందిన భారీ ట్రక్కులు, టిప్పర్లు, ట్యాంకర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డ్‌లో పోస్తున్నారు. మూడు వందల లారీల ద్వారా రోజుకు 1200 ట్రిపుల వరకు చెత్తను తెచ్చి అక్కడ పోస్తున్నారు. రాంకీ సంస్థ తన లాభాల కోసం జవహర్‌నగర్ చుట్టు పక్కల ప్రాంతాన్ని బలి చేసింది. డంప్ చేసే చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వంద శాతం ప్రాసెసింగ్ చేయకుండా వదిలేయడంతో చెత్త గుట్టలను తలపించేలా పేరుకుపోతుంది. చెత్తకుప్పల నుంచి వెలువడే ఘాటైన దుర్గంపు వాసలనలు చుట్టూ 15 కిలో మీటర్ల వరకు వ్యాపిస్తున్నారు. ఆ ప్రాంతంలో నివశించే ప్రజలంతా వాసన భరించలేకపోతున్నారు. 10 కిలో మీటర్ల పరిధిలోని భూముల్లో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. బోర్ల నుంచి రంగుమారిన నీళ్లు వస్తుండడంతో రైతులు పంటలు పండించడం మానేసి వ్యవసాయాలకు దూరమయ్యారు. డంపింగ్ యార్డ్ కింద తవ్విన చెర్వులోకి తడిచెత్త వ్యర్థపు మురుగు నీరు చేరుతుంది. వర్షం పడినప్పుడు ఆ చెర్వు నిండి వరదనీరంతా దిగువన ఉన్న చెర్వుల్లో కలవడంతో మత్స్యకారులు చేపలు చనిపోతున్నాయి. దీంతో చేపల పెంపకమే లేకుండా పోయింది. వ్యర్థ రసాయన జలాలను గేదెలు, పశువులు, గొర్రెలు, మేకలు ఇతర జీవాలు తాగట్లేదు.

15 కిలో మీటర్ల పరిధిలో దుర్గందపు వాసన

డంపింగ్ యార్డ్ చుట్టు పక్కల 15 కిలో మీటర్ల వరకు దుర్గందపు వాసనలు వస్తున్నాయి. గుట్టలపైన చెత్త పోయడంతో దుర్గంపు వాసన గాల్లో కలిసి చుట్టుపక్కల ప్రజలు ఊపిరి పీల్చుకోలేకపోతున్న పరిస్థితి ఉంది. గాల్లో తేమ ఉన్న కాలంలో అయితే వాసన భరించలేకపోతున్నామని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దమ్మాయిగూడం, శాంతినగర్, ఆదర్శనగర్, చిర్యాల, అద్రాస్‌పల్లి, కార్మికనగర్, బండ్లగూడ, డబుల్‌బెడ్ రూమ్స్, రాజీవ్ గృహ కల్ప వంటి కాలనీల్లో నివశించే ప్రజలు నిత్యం వాసనతో సవాసం చేస్తున్నారు. చర్మవ్యాధులు, శ్వాసకోస, గర్భస్రావం, తలనొప్పి వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. డంపింగ్ యార్డ్‌లో పనిచేస్తున్న వెయ్యి కార్మికులు అక్కడ పనిచేయడం వల్ల పదేళ్ల జీవిత కాలపు ఆయుష్షును కోల్పోవాల్సి వస్తుందని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

పంటలకు దూరమైన రైతులు

డంపింగ్‌యార్డ్ నుంచి వెలువడే వ్యర్థపు నీరంతా వర్షాలతో భూమిలో ఇంకుతుంది. అది భూమి పొరల్లో చేరడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. బోర్లు నడిపితే నీరు రంగు మారి వస్తున్నాయి. చెర్వుల్లో కూడా వ్యర్థపు నీరు చేరడంతో కలుషితమయ్యాయి. దీంతో పది కిలో మీటర్ల మేర బోర్లు, చెర్వులు, కుంటలన్నీ రంగునీళ్లతో నిండిపోవడంతో రైతులు పంటలు పండించడంలేదు. బోర్లు, వ్యవసాయ పొలాలు, బావుల్ని కదిలేశారు. గొర్రెలు, మేకలు, చేపల పెంపకం కూడా దెబ్బతినడంతో వృత్తిదారులు జీవనాధారం కోల్పోయామని చెబుతున్నారు. ప్రజలు పిల్టర్ నీళ్ల తప్ప బోర్లు, బావుల్లోని నీళ్లను ఉపయోగించే పరిస్థితి లేదు.

చెత్తను వంద శాతం ప్రాసెసింగ్ చేయని రాంకీ

హైదరాబాద్‌లో నిత్యం పొగయ్యే చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌లో పోసేందుకు జీహెచ్ఎంసీ రాంకీ సంస్థతో ఒప్పందం చేసుకుంది. నిత్యం 300 భారీ వాహనాల ద్వారా 1200 ట్రిపుల వరకు చెత్తను రాత్రింబవళ్లు తెచ్చి పోస్తున్నారు. టన్ను చెత్తను తీసుకెళ్లినందుకు రూ.1400 జీహెచ్ఎంసీ చెల్లిస్తుంది. అలా తెచ్చిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో జల్లెడ ఇతర మిషన్ల ద్వారా ప్రాసెసింగ్ చేయాలి. అందుకేమీ చెల్లించబడదు. అయితే చెత్తను ప్రాసెస్ చేయడం రాంకీ సంస్థకు ఖర్చు అవుతుందన్న నెపంతో 40 శాతం చెత్తనే ప్రాసెస్ చేసి మిగతాదంతా గుట్టపై పోస్తున్నారు. దీంతో దుర్వాస అధికంగా వెదజల్లుతుంది. చెత్తను ప్రాసెస్ చేయడం ద్వారా కరెంట్, బయోగ్యాస్, ఎరువులు తయారవుతాయి. ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్, ఐరన్ మెటీరియల్ వేరు చేసి అమ్ముకుంటున్నారు. ప్రాసెసింగ్ ఖర్చును మిగుల్చుకోవడం కోసం రాంకీ చెత్తనంతా అక్కడే గుట్టలపై మిషన్లు పెట్టి కుక్కుతుంది.

ప్యారానగర్‌ను జవహర్‌నగర్ చేయొద్దు:సీపీఎం

జవహర్‌నగర్ మాదిరిగా ప్యారానగర్, నల్లవల్లి, గుమ్మడిదల ప్రాంతాన్ని కాలుష్య కుంపటి చేయొద్దని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చెత్త డంపింగ్ యార్డ్‌ను సంగారెడ్డి, మెదక్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గొల్లపలి జయరాజు, నర్సమ్మ, కె.రాజయ్య, ఎ.మల్లేశం, అతిమేల మాణిక్, ఎం.నర్సింహులు, నాగేశ్వర్‌రావు, సంతోష్‌తో పలువులు నాయకులు డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంకీ సంస్థ లాభాల కోసం లక్షలాది మంది జీవితాల్ని బుగ్గిపాలు చేస్తుందన్నారు. జవహర్‌నగర్ ప్రాంతాన్ని పాడు చేసినట్లే గుమ్మడిదల మండలాన్ని సైతం కలుషితం చేయాలని రాంకీ కుట్రలు చేస్తుందన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు జేఏసీతో కలిసి ప్రజా సంఘాల పోరాట వేదిక పోరాడుతుందన్నారు. స్థానిక ప్రజలు, రైతులు, కార్మికుల్ని కలిసి డంపింగ్ యార్డ్ వల్ల ఏర్పడ్డ కష్టాల గురించి అడిగి తెల్సుకున్నారు.

గీతంలో అనువాదంపై జాతీయ కార్యశాల

- వక్తలుగా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్లు
- సదస్యులుగా పాల్గొంటున్న ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'అనువాదం: చరిత్ర, తేడాలు, పునరుద్ధరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ బుధవారం లాంచనంగా ప్రారంభించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సదస్యులకు సూచించారు.ఈ రంగంలోని ప్రముఖ పండితులు, నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ఎం.శ్రీధర్‌బీ మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జె.బాలసుబ్రమణ్యంబీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీబీ స్వతంత్ర స్కాలర్. అనువాదకురాలు, కార్యకర్త వి.గీత వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తలుగా పాల్గొంటున్నారు.ప్రారంభ కార్య క్రమంలో ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ శ్రీధర్ 'అనువాదం, చర్చలు, సమస్యలు, సవాళు', 'అనువాద సాధనలో గుర్తింపులు, తేడాలు, మార్జినాలిటీలు' అనే అంశాలపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు ఇచ్చారు. 'తమిళ కుల వ్యతిరేక రచన: ఆలోచనలు, అనువాద నెట్ వర్క్' అనే సెషన్లో డాక్టర్ బాలసుబ్రమణ్యం భాష, సామాజిక న్యాయం యొక్క ఖండనలను వివరించారు. స్త్రీవాద అభ్యా సంగా అనువాదం: పదాలు, వ్యక్తీకరణలతో పోరాటాలను లెక్కించడం', 'ఆంగ్లంలోకి పాఠాలను అందించడం: గమని కలు, వ్యాఖ్యానాలకు మించి ఎంత సందర్భం అవసరం?' అనే అంశాలను వి.గీత విపులీకరించారు. 'భాష, ఆపదలు', 'మౌఖికం, మార్జినాలిటీ, ఉనికిలో లేని ఆర్కైవ్' అనే అంశాల పై ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ ప్రసంగించడంతో పాటు కీలకమైన భాషాపరమైన ఆందోళనలను ప్రస్తావిస్తారు. డాక్టర్ జోజ్ ధేల్ రాహుల్ హిరామన్, డాక్టర్ సుష్మితా పరీక్, డాక్టర్ ప్రతిమ్ దాస్ ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఆంగ్ల, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, విశిష్ట అతిథులను హృదయపూర్వకంగా స్వాగతిం చి, కార్య క్రమం ప్రధాన ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు. గొప్ప చర్చ లు, మేధోపరమైన కార్యకలాపాలతో, సాంస్కృతిక కథనాలు, చరిత్రలను రూపొందించడంలో అనువాద పాత్రపై అర్థ వంతమైన సంభాషణను పెంపొందిస్తోన్న ఈ కార్యశా లలో హైదరాబాద్, ఢిల్లీ, మద్రాసు, పాండిచ్చేరి, కలకత్తా విశ్వవి ద్యాలయాలతో పాటు ఇఫ్లూ, ఐఐటీ మద్రాసు వంటి ప్రతిష్టా త్మక సంస్థల నుంచి దాదాపు 38 మంది ప్రతినిధులు పా ల్గొంటున్నారు. ఇది విజయవంతంగా ముగిశాక ఇందులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేస్తారు.



పోలింగ్ 8 గంటలకు షురూ



- సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- పట్టభద్రులు 70713 ... ఉపాధ్యాయులు 7249 ఓటర్లు
- 174 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- పోలింగ్ కేంద్రాలకు చేరిన సామాగ్రి, సిబ్బంది
- సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్‌తో నిఘా
- పోలింగ్ తర్వాత కరీంనగర్‌కు బ్యాలెట్ బాక్కుల తరలింపు
- ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన కలెక్టర్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ రెండు నియోజకవర్గాలకు గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, సిబ్బంది బుధవారమే చేరుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లను మూడు జిల్లాల రిటర్నింగ్ అధికారులు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్‌తో నిఘా పెట్టారు. భారీ బందోబస్తును పోలీస్ శాఖ ఏర్పాటు చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 70713 మంది పట్టభద్రులు, 7249 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన సామాగ్రి, సిబ్బంది

బుధవారం మధ్యాహ్నం నుంచే ఎన్నికల సామాగ్రి, సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలోని స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపర్చిన బాలెట్ బాక్సులను పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బలగాల మధ్య రూట్ సూపర్‌వైజర్లు తీసుకెళ్లారు. బ్యాలెట్ పద్ధతిలో జరగనున్న ఎన్నికలు కావడంతో బాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రిని పోలింగ్ సిబ్బందిని ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ముగుస్తుంది. అప్పటికే పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో కొద్దిమందే ఓటర్లు ఉన్నందున రద్దీ పెద్దగా ఉండే అవకాశంలేదు.

పట్టభద్రులకు 102... ఉపాధ్యాయులకు 72 పోలింగ్ కేంద్రాలు

ఎన్నికల నిర్వహణలో భాగంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులకు వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల కోసం 102 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయుల కోసం 72 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాల వారిగా చూస్తే సంగారెడ్డి జిల్లాలో పట్టభద్రుల కోసం 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయుల కోసం 28 ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లాలో పట్టభద్రుల కోసం 22, ఉపాధ్యాయులకు 21 పోలింగ్ కేంద్రాలు, సిద్ధిపేట జిల్లాలో పట్టభద్రుల కోసం 40, ఉపాధ్యాయుల కోసం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియను క్షుణంగా పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ పద్ధతిని ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

70713 మంది పట్టభద్రులు

ఉమ్మడి మెదక్ జిల్లాలో 70713 మంది పట్టభద్రులు ఓటు హక్కు కల్గి ఉన్నారు. జిల్లాల వారిగా పరిశీలిస్తే సంగారెడ్డి జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా ఇందులో మహిళలు 8269 మంది, పురుషులు 17383 మంది ఉన్నారు. మెదక్ జిల్లాలో మొత్తం 12472 మంది ఓటర్లుండగా మహిళలు 3593 మంది, పురుషులు 8879 మంది ఓటర్లున్నారు. సిద్ధిపేట జిల్లాలో మొత్తం 32589 మంది ఓటర్లుండగా మహిళలు 11002 మంది, పురుషులు 21587 మంది ఓటర్లున్నారు.

ఉపాధ్యాయ ఓటర్లు 7249 మంది

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 7249 మంది ఉపాధ్యాయ ఓటర్లున్నారు. సంగారెడ్డి జిల్లాలో 2690 మంది ఓటర్లుండగా మహిళలు 1170 మంది, పురుషులు 1520 మంది ఉన్నారు. మెదక్ జిల్లాలో 1347 మంది ఓటర్లుండగా ఇందులో మహిళలు 548 మంది, పురుషులు 799 మంది ఓటు హక్కు కల్గి ఉన్నారు. సిద్ధిపేట జిల్లాలో 3212 మంది ఓటర్లుండగా వీరిలో మహిళలు 1192 మంది, పురుషులు 2020 మంది ఓటర్లున్నారు.

కరీంనగర్‌కు బ్యాలెట్ పెట్టెల తరలింపు

పోలింగ్ పూర్తయిన తర్వాత ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోని బ్యాలెట్ బాక్సుల్ని ప్రత్యే పోలీస్ బలగాలతో కరీంనగర్‌లోని కౌంటింగ్ స్టేషన్‌కు తరలిస్తారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఏర్పాటు చేసిన రూట్ ఆధారంగా సాయంత్రం 4 గంటల తర్వాత పోలింగ్ ముగియగానే సీల్ చేస్తారు. వాటిని ప్రత్యేక వాహనాల్లో కరీంనగర్‌కు తీసుకెళ్తారు. అందు కోసం ప్రత్యేక బందోబస్తును మూడు జిల్లాలకు చెందిన ఎస్పీలు, సీపీ ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్-కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్‌కు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్‌లా వారీగా సెక్టార్, ప్రీసెండింగ్, అదనపు ప్రీసెండింగ్ అధికారులు మీకు అంజేసిన పోలింగ్ మెటీరియల్ ను క్షుణ్ణంగా చెక్ చేసుకోవాలనీ, ఎలాంటి సమస్యలు వచ్చిన ఇక్కడే మాస్టర్ ట్రైనర్‌లని అడిగి నివృత్తి చేసుకోవాలనీ సిబ్బందికి ఆయన సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, తహసీల్దారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అందని రైతు భరోసా

- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతన్నలు
- ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

నవతెలంగాణ-కొండాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా' రైతులకు అందకుండా పోతోంది. ఎకరానికి రూ.6వేల పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందిస్తామని ఈ ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడతగా 2 ఎకరాలలోపు భూమి వున్న రైతులకు, రెండో విడతలో మూడు ఎకరాలు ఉన్న రైతులకు బ్యాంకుల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అలా జరగలేదు. చాలా మంది రైతులు రైతులు బ్యాంకులకు వెళ్లి ఖాతాలను పరిశీలించగా డబ్బులు మాత్రం జమ కాలేదని తెలుస్తోంది. దాంతో తమకు రైత భరోసా వస్తుందో రాదో అని రైతులు ఆందోళన పడుతున్నారు. కొన్నిచోట్ల ఎకరం భూమి ఉన్నప్పటికీ రైతు భరోసా సాయం అందలేదని రైతులు బ్యాంకులు చుట్టూ.. వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

కొండాపూర్ మండలంలో సుమారు 18,799 మంది రైతులు ఉండగా..11694 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.7,63,02,053 ప్రభుత్వం జమ చేసింది. దాంతో మిగిలిన 7,105 మంది రైతులు రైతు భరోసా కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కాగా అధికా రులు కూడా దీనిపై స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండానే..? రైతు భరోసా వేయకపోవడంతో తీవ్ర నైరాశ్యంలో కుంగిపోతున్నారు. ఇప్పటికే మూడు ఎకరాల వరకు రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే మూడెకరాల లోపు గల వారికి కూడా రైతు భరోసా రాకపోవటంతో సంబంధిత రైతులు వ్యవ సాయ కార్యాలయాలకు వద్దకు వెళ్లి అధికారులను ప్రశ్నిస్తు న్నారు. సర్వే నెంబర్లను చూసి మీది ప్రాసెస్‌లో ఉందని అధికారులు చెప్తండడంతో.. రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులందరికీ జమ చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులందరికీ రైతు భరోసా డబ్బులు జమ చేయాలి. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ పెట్టుబడి కింద ఇచ్చే రైతు భరోసాను రైతులకు నిలిపివేయడం చాలా దుర్మార్గం. తక్షణమే రైతులందరికీ రైతు భరోసాను అందజేయాలి.

- కే.రాజయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

పరమేశ్వరుని దయతో కాళేశ్వరం నీళ్లు...కేసీఆర్‌తో అభివృద్ధి

శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

కెఎస్ఎంస్కూల్స్ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

పరమేశ్వరుని దయతో కాలేశ్వరం నీళ్ల కేసీఆర్‌తో తెలంగాణ అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని శ్రీ బుగ్గ రాజశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కెఎస్ఎమ్ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి అంటే చెంబెడు నీళ్లళ్ల బిల్వ పత్రం మంచి మనసుతో స్వామిని అభిషేకిస్తే చాలు పొద్దాంత ఉపవాసం రాత్రి కి జాగరణలో ఎంతో ముక్తిని పొందుతాము. కోరికలు ఆలోచనలు అదుపులో పెట్టుకొని శివ నామ స్మరణతో స్వామిని కొలుస్తాం.పేదలు ధనికులు లేరు, అందరు సమానంగా స్వామికి అభిషేకం చేసే గొప్ప పండగ శివరాత్రి. కేసీఆర్ కృషితో ఈ ప్రాంతం సస్యాశ్యామలం అయిందన్నారు. కాళేశ్వరం జలాలు లేకుంటే ఈ సమయంలో నీళ్లు ఉండేనా తెలిపారు. బుగ్గ రాజేశ్వర



ఆలయంకు గత ప్రభుత్వంలో రూ.39 లక్షలు మంజూరు చేసుకున్నాము. ఆలయం దినదినాభివృద్ధి జరుగుతుంది. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాగన్న కరుణాకర్, మాజీ ఎంపీపీ బాలకృష్ణ ,మాజీ వైస్ ఎంపీపీ సంతోష్, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 22 గొర్రెలు మృత్యువాత



-18 గొర్రెలకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ములుగు

గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 22 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో 18 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మదునూరి బిక్షపతి మంగళవారం సాయంత్రం ఇంటి సమీపంలోని కొట్టంలో గొర్రెలను తోలాడు. బుధవారం తెల్లవారుజామున వీధి కుక్కలు గుంపుగా వచ్చి గొర్రెల మందపై దాడి చేశాయి. ఈ దాడిలో 22 గొర్రెలు మృత్యువాత పడగా.. 18 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఉదయం 5 గంటల సమయంలో కొట్టం వద్దకు వచ్చే సరికి గొర్రెలు మృత్యువాత పడి ఉండటం చూసి బిక్షపతి కన్నీటి పర్యంతమయ్యాడు. మిగతా 18 గొర్రెలు కూడా బతికే అవకాశం లేదని, సుమారు 5లక్షల 50వేలపై గానే నష్టం జరిగిందని వాపోయాడు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాడు.

ఘనంగా మహాశివరాత్రి జాతర

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఐదు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ తెలిపారు. బుధవారం బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో జరుగుతున్న జాతరను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శివరాత్రి జాతరకు ఒక్క సంగారెడ్డి జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్ మహానగరంతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నా రన్నారు. బీరంగూడ జాతరకు తరలివస్తున్న భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. దర్శనమనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఈ మహా జాతరకు 6 లక్షల నుంచి 7 లక్షల వరకు భక్తజనం తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేశామని వివరించారు. భక్తులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తాగునీటిని అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహి స్తున్నామన్నారు. భక్తులకు తగిన విధంగా ఏర్పాట్లు చేయడంలో ఆలయ కమిటీతో పాటు అధికారులను చొరవ అభినందనీయమని అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ చెప్పుకొచ్చారు. జాతర ఏర్పాట్లలో అన్నిశాఖలు సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు.

అప్పుల బాధతో పురుగుల మందు తాగిన రైతు మృతి



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లికి చెందిన రైతు పిట్ల రాజు (38) అప్పుల బాధతో పురుగుల మందు తాగి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై జి.శివానందం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లికి చెందిన పిట్ల రాజు తనకు ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు పండిస్తూ చేస్తూ జీవనం సాగించేవాడు. పంటలు సరిగా పండకపోవడంతో దాదాపు రూ.2 లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పులు ఎక్కువైపోయి, వాటిని తీర్చలేని పరిస్థితికి చేరాడు. అప్పులు ఇచ్చినవారు ప్రతిరోజు అడుగుతుండడంతో, వారికి సమాధానం చెప్పలేక, తెచ్చిన అప్పులు తీర్చలేక, మంగళవారం తన పొలం వద్దకు వెళ్లి గుర్తు తెలియని పురుగు మందును తాగాడు. పిట్ల రాజు పురుగుల మందు తాగిన విషయం తెలుసుకున్న భార్య, సోదరుడు ఆంజనేయులు, కుటుంబ సభ్యులు వెంటనే రాజును తూప్రాన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య రేణుక, ఇద్దరు కుమారులు అరవింద్ (9వ తరగతి), మహేష్ (6వ తరగతి)లు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.శివానందం తెలిపారు.

బ్రహ్మోత్సవాలను సమన్వయంతో నిర్వహించాలి

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్ది పేట



పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్ల పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. సిద్ధిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆలయం ఎంతో ప్రాచస్త్యం కలిగిఉందని, అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు. గతంలో మాదిరి ఇప్పుడు కూడా అర్ధశతబ్దపు ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారిచె జరగడం మన అదృష్టం, ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవంగా నిర్వహించాలని చెప్పారు. అందుకు అందరు సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యతలు తీసుకోని చేయాలని చెప్పారు. చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21న కళ్యానోత్సవమ్, 22న మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు. ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, ఆలయ ఈవో విశ్వనాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పంచాయుత రామ లింగేశ్వర ఆలయం సంగారెడ్డిలో వాసవి క్లబ్స్ సంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అడ్మినిస్ట్రేషన్ ఉపా ధ్యక్షులు వి.ఎన్ చంద శ్రీధర్, జిల్లా గవర్నర్, గౌరవ అతిథిగా ఇరుకుల్ల ప్రదీప్ కుమార్, కొంపల్లి విద్యాసాగర్, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, నామ భాస్కర్, అల్లేంకి విజయభాస్కర్, ఆర్‌సి చంద శ్రీదేవి, డిస్టిక్ కో ఆర్డినేటర్, విఎన్ నామ పద్మ, అధ్యక్షురాలు న్యాల అనురాధ, యూత్ అధ్యక్షులు గుడికందుల రాజు, కోశాధికారి సచిత్ర వాసవి క్లబ్ సభ్యులు స్వాతి, దేవేందర్, శిల్ప, భాస్కర్, విజయ్, పోల మధు పద్మజ సభ్యులు పాల్గొన్నారు.

పొట్లపల్లి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా

-ఈ ప్రాంత ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఇరవై సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రికి దర్శించుకుంటున్న భవిష్యత్‌లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మహా శివరాత్రి సందర్భంగా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లిలో స్వయం భూ రాజ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రాంతం అంత ప్రాజెక్టులు పూర్తి అయి మంచి పంటలతో సుభిక్షంగా ఉండలని, అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండలని ఆ రాజ రాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులకు సౌకర్యాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వర త్వరగా క్యు లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్ళే కాదు ఇతర జిల్లాల వాళ్ళు కూడా కొంగు బంగారం అన్నారు. పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకుంటారని అన్నారు. ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయ పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేసినట్టు తెలిపారు .భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.

కాశీనాథ్ మందిర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని అతి పురాతన ఆలయం కాశీనాథ్ మందిర్‌ను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తన సతీమణి అనుపమతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే నారాయణఖేడ్ మండల పంచవటి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆనంద్ స్వరూప్ శేట్కార్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ వైస్ చైర్మన్, వివేకానంద హనుమాండ్లు మాజీ కౌన్సిలర్లు, సంగమేశ్వర్ సెట్, కాశీనాథ్ సేట్ పాల్గొన్నారు.

వెంకట ఖాజా దర్గాను దర్శించుకున్న మంత్రి



నవతెలంగాణ-వట్‌పల్లి

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం లోని వెంకట ఖాజా ఉరిసే షరీఫ్ 39వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల మొదటిరోజైన బుధవారం వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమంలోని భవనంలో ఆశ్రమ ట్రస్ట్ చైర్మెన్‌తో పాటు పలువురు భక్తులను జాతర ఉత్సవాల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు న్యాయవాది పట్లోళ్ల సంగమే శ్వర్, వట్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంగారెడ్డి, వట్టపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పత్రి విటల్ తదితరులు ఉన్నారు.



కోటి రుద్రాక్ష లింగార్చనలో నీలం మధు

నవతెలంగాణ-సంగారెడ్డి

మహాశివరాత్రి పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఫసల్వాది గ్రామంలో బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి రుద్రాక్షలింగార్చన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ సతీసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమాన్ని చేపట్టి భక్తుల్లో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా కృషి చేస్తున్న మహేశ్వర సిద్ధాంతి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవా నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం

నవతెలంగాణ-అమీన్‌పూర్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం చేశామని డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ తెలి పారు. అమీన్‌పూర్ కేంద్రం 3 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. బీరంగూడ మండల ప్రజాపరిషత్ స్కూల్‌లో 420, 421, 217 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 420 పోలింగ్ కేంద్రం పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి 1245 మంది ఓటర్లు ఉండగా, 421 పోలింగ్ కేంద్రంలో 1214 మంది ఓటర్లు ఉన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి 217 వ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, 175 మంది ఓటర్లు ఉన్నారు. అందులో భాగంగానే బీరంగూడ ఎంపీపీఎస్‌లో ఏర్పాట్లను పరిశీలించారు.



17వ వార్డులో పండ్ల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని బుధవారం పండ్లు పంపిణీ చేశారు. స్థానిక మైనార్టీ యువకులు ఇంటింటికి తిరుగుతూ కాలనీ ప్రజలకు పండ్లను అందజేశారు. మహాశివరాత్రి పండగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ నాయకులు కాజా, అక్బర్, హర్షద్, చోటు ఖాన్, అడ్డు, మోమిన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బీరదార్ దత్తు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మనూర్

మండలంలోని దోసపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బీరదార్ దత్తు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గ్రామ నాయకులు ఆయనకు శాలువా కప్పి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో చెన్నప్ప, కుశప్ప, వీరన్న, సత్యనారాయణ, అశోక్, నిజప్ప తదితరులు పాల్గొన్నారు.



నేడే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొత్త మండలంగా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రంగా జిల్లా అధికారులు గుర్తించారు. చౌటకూర్ మండలంలో పట్టభద్రులు 273 మంది, ఉపాధ్యాయులు 18 మంది ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును పొంది ఉన్నారు. ఎన్నికల కేంద్రాన్ని తహసీల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది బుధవారం పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా అధికారులు, జోగిపేట సీఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

సందర్శకులతో శివాలయాలు కిటకిట

నవతెలంగాణ-అమీన్‌పూర్

మహాశివరాత్రిని పురస్కరించుకుని శైవక్షేత్రాలు, ఆశ్రమాలు గ్రామాల్లో వెలసిన శివాలయాలు ఆధ్యాత్మిక సందడిని సంతరించుకున్నాయి. ప్రజలు వేకువజాము నుంచే నది స్నానాలు ఆచరించి శివయ్యకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

హైదరాబాద్ మహానగర శివారులోని బీరంగూడ ఆలయం మహా శివరాత్రికి భక్తులకు కిటకిటలాడింది. శ్రీశైలం భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం తర్వాత అంతటి ప్రసక్తి కలిగి భక్తుల పాలిట కొంగు బంగారంలా మారింది బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి దేవస్థానం. ఇక్కడ కొలువైన మల్లికార్జునుడు సాక్షాత్తు శ్రీశైలం మల్లికార్జునితో సమానమని, శ్రీశైలం వెళ్లలేని భక్తులకు ఇక్కడే దర్శన మివ్వడంతో నిత్యం వేలాది మంది భక్తులతో కిటకిటలాడుతోంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అధికారులు ప్రత్యేక పర్యవేక్షణలో చేసిన ఏర్పాట్లతో భక్తులకు ఎక్కడా ఇబ్బం దులు కలగలేదు. 6 నుంచి 7 లక్షల మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ కమిటీ నూతన చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు.మహాశివరాత్రి మరుసటి రోజు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం పార్కింగ్, ఇతర సదుపాయాలు కల్పించారు. అన్నదానం చేసేందుకు వీలుగా నాలుగు ప్రత్యేక కేంద్రాలు సమకూర్చారు. ఎండోమెంట్ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ ఆదేశాల మేరకు పటాన్చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి పర్యవేక్ష ణలో బందోబస్తు కల్పించారు. మియాపూర్, రామచంద్రాపురం, సికింద్రాబాద్, మెహిదీ పట్నం, సంగారెడ్డి, పటాన్చెరు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిద్ధం చేసింది. ఆలయ ముందు భాగంలో రూ.30 లక్షలతో ప్రత్యేకంగా కోనేరు ఏర్పాటు చేశారు. అందులో మహాశివుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కోనేరును మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇదిలావుంటే.. మహాశివరాత్రి ఏర్పాట్ల కోసం మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, వాటర్ బోర్డు, ఆర్టీసీ, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ అధికారులతో నిరంతరం కృషి చేస్తున్నారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రానీయ్యబోం
- ఖైసా సుధాకర్ యాదవ్,



ఆలయ చైర్మన్

యేటా శివరాత్రి ఉత్సవాలను ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. ఈ ఆలయానికి సంగారెడ్డి జిల్లా నుంచే కాకుండా ఇటు జంటనగరాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు సందర్శి స్తుంటారు. ఈసారి దాదాపు 5 లక్షల మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులను రాకుండా ఏర్పాట్లు చేశాం. అధికారుల సమన్వయంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్ల కంప్లీట్ చేశాం.

అన్ని ఏర్పాట్లు చేశాం : శశిధర్ గుప్తా, ఆలయ ఈఓ

శివరాత్రికి ఒకరోజు ముందు నుంచే ఈ ఆలయంలో ఉత్సవాలను ప్రారంభించాం. తొలిరోజు పుణ్యక్షేత్రంలో ఆలయ ప్రదక్షిణ, గోపూజ, కలశ పూజ గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం నిర్వహిస్తాం. శివరాత్రి పర్వది నాన తెల్లవారుజామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అనంతరం భక్తులకు దర్శన భాగ్యం ఉంటుంది. మహాపర్వదినం రోజే మహామండపంలో రుద్రాభిషేకం అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో అభిషేకం ఉంటుంది. సాయంత్రం రథోత్సవం జరగనుంది. మరుసటి రోజు వసంతో త్సవం నిర్వహిస్తాం. చివరిరోజు రుద్రహోమం చేయడంతో దేవాలయంలో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా దారిపొడవున చలువ పందిళ్లు, నీటి సౌకర్యం, పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేశాం.

చిన్నసమస్య కూడా రానీయ్యబోం : రవీందర్‌రెడ్డి, ఆర్డీఓ

బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయానికి శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులను రానీయ్యబోం. గత రెండు మూడ్రోజులుగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు ఆలయంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. ఇక్కడికి వచ్చే భక్తులకు తాగునీటితో పాటు అన్నదాన వసతి కల్పిస్తున్నాం. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకున్నాం. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసుకోవాలని అన్నిశాఖల అధికారులను ఆదేశించాం.



జహీరాబాద్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలన్నీ సందర్శకులతో కిటకిటలాడాయి. ఝరాసంఘం మండలంలోని కేతకీ సంగమేశ్వర ఆలయం, జహీరాబాద్ పట్టణంలోని, సోమేశ్వర ఆలయం గడివిధి, శివాలయం శాంతినగర్, సిద్దేశ్వర దేవస్థానం అల్గోల్ రోడ్డులో ఉన్న మందిరాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం. ఉజ్వల్ రెడ్డిలకు శివాలయం అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాలతో సన్మానించారు. సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆయా ఆలయాల కమిటీ సభ్యులు కార్యదర్శులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమాల్లో సీడీసీ చైర్మెన్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకాల్ సుభాష్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, పి.నర్సింహా రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : మహాశివరాత్రి పుస్కరించుకొని అందోల్ మండలంలోని అందోల్ జోగిపేట మున్సిపల్, డాకుర్, కంసాన్పల్లి, నేరడిగుంట తదితర గ్రామాల్లో ఆలయాలు సందర్శకులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోగిపేటలోని జోగినాథ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉపవాస దీక్షలు పట్టిన వారు సాయంత్రం ఆలయాల వద్ద దీక్షలను విరమింప చేశారు.

జోగినాథ ఆలయం వద్ద ప్రప్రథమంగా గిరి ప్రదర్శన..

పలు ఆలయాల్లో ఎంపీ, ఎమ్మెల్యే, పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు



నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని శ్రీ జోగినాథ ఆలయం వద్ద ప్రప్రతమంగా జోగినాథ గుట్ట గిరి ప్రదర్శన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు జోగినాథ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు డాకూరి శంకర్, ఆలయ పూజారి భద్రప్ప లు తెలిపారు. సాయంత్రం 3.51 గంటలకు సాంప్రదాయ పద్ధతిలో గిరి ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

మనూర్ : మండలంలోని బాధలగావ్ బోరంచ శివాలయానికి, నాగల్గిద్దలోని పాండురంగ మందిరానికి సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా దర్శనం చేసుకొని పూజలు చేశారు.

గుమ్మడిదల : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి.. స్వామిని దర్శించుకున్నారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మరోపక్క శివరాత్రి ఉపవాసాల నేపథ్యంలో పండ్ల ధరలు అమాంతం పెరిగాయి. దాంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

న్యాల్‌కల్ : రేజింతల్ సిద్ధి వినాయకల ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పురాతన పేరుగాంచిన ఆలయం కావడంతో.. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. శివలింగానికి పూలు పత్రి సమర్పించి అబిషేక ఆర్తితో విశిష్ట పూజలు నిర్వహించారు. సుఖ సంతోషాలతో.. పాడిపంటలతో విలసిల్లాలని శివుడిని కోరుకున్నారు.









'కేతకీ'కి పోటెత్తిన జనం

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ది చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర ఆలయంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్ల వారుజాము నుంచే భక్తులు ఆలయానికి భారీగా పోటెత్తారు. స్వామివారి ధర్మ దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతోంది. శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవ, మేల్కొల్పు సేవ, మహారుద్రాభిషేకం, మహా మంగళ హారతి నిర్వహించిన అనంతరం వేకువ జామునే భక్తులకు దర్శనాన్ని అనుమతించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు భారీగా తరలి వచ్చారు. జహీరాబాద్, బీదర్, నారాయణఖేడ్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్రగా తరలివచ్చి దర్శించుకున్నారు.





ఉత్సవాల్లో కార్మికుల కృషి ఎనలేనిది..

తొమ్మిది రోజులపాటు జరిగే కేతకి బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్య కార్మికుల కృషి ఎనలేనిదని చెప్పవచ్చు. మహా శివరాత్రి రోజున ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహా రాష్ట్ర నుంచి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఆలయ పరిసర ప్రాంతంలో క్షణక్షణం ఎలాంటి చెత్త లేకుండా శుభ్రపరచడంలో వారి కృషి ఎనలేనిదని చెప్పవ చ్చు. మున్సి పాల్టీ, మల్టీ పర్పస్ వర్కర్స్‌ను పంచాయితీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ తగు చర్యలు తీసుకున్నారు. పోలీస్ శాఖ కృషి సైతం బ్రహ్మో త్సవాల్లో ప్రతిష్ట బందోబస్తును నిర్వహించి పర్యవేక్షించారు.

భగ్గుమన్న పండ్ల ధరలు..

మహాశివరాత్రికి సాధారణంగా భక్తులు ఉపవాసం ఉంటు ఆ మహా శివునికి విశేషమైన భక్తిని చాటుతారు. ఇదే అనువుగా చేసుకున్న పండ్ల వ్యాపారులు ఒకేసారిగా ధరలను పెంచడంతో మధ్యతరగతి ప్రజలు అధిక ధరలను చెల్లించాల్సి వచ్చిందని భక్తులు వాపోయారు. రోజువారి ధరల కంటే శివరాత్రి రోజున అధిక ధరలు పలికాయని భక్తులు నిరాశ చెందారు. మహాశివరాత్రికి పండ్ల వ్యాపారులు ఆలయ పరిసరాలల్లో కాకుండా వేరేచోట విక్రయాలు జరిపే విధంగా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని కొందరు భక్తులు వారి అభిప్రాయాలను తెలిపారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు..



మహాశివరాత్రి పురస్కరించుకొని కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా న్యాయమూర్తి భవాని చంద్ర, జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్,ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యు లు బీబీ పాటిల్, టీఎస్ఎస్పి సీడీసీ మాజీ చైర్మెన్ వై నరోత్తం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలంమధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, హనుమంత రావు పాటిల్, తదితరులు స్వామివారి దర్శిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జహీరాబాద్

నేటి నుంచి జరగబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆర్డీవో రామ్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి పోలింగ్ బూత్‌ల వరకు సామగ్రిని సరఫరా చేసే వాహ నాలను ట్రెయినీ కలెక్టర్ మనోజ్ కుమార్ జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ డివిజన్ పరిధిలో 7 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఓటు





కోసం మరియు 6 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జహీరాబాద్ డివిజన్ పరిదిలో మొత్తం 4544 పట్టభద్రులు మరియు 509 ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికకు సంబంధించి పోలింగ్ సిబ్బంది, పోలింగ్ సామగ్రి సంబంధించిన బస్సులను పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. ఓటింగ్ టైమింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఏ విధమైన ప్రలోభాలకు గురికాకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అనాథశవం పట్ల కర్కశత్వం

శవయాత్ర వాహనం ఇవ్వని మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-జోగిపేట

అనాథశవం పట్ల అందోల్-జోగిపేట మున్సిపల్ అధికారులు ఖర్కశత్వంగా ప్రవర్తించారు. మున్సిపల్ కార్యాలయం పక్కనే అనాథ శవం ఉండగా.. కనీసం శవయాత్ర వాహనం కూడా ఇవ్వలేదు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అందోల్ మండలం అక్సాన్పల్లి గ్రామానికి చెందిన విద్యావతి(65) మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబం కొంతకాలంగా మున్సిపల్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న ప్రధాన రహదారి పక్కన గుడిసె వేసుకొని నివాసం ఉంటున్నారు. వారు గ్రామంలో చెత్తను ఏరుకొని జీవనం సాగించేవారు. గతంలోనే భర్త మరణించడంతో విద్యావతి తన కూతురుతో కలిసి అక్కడ నివాసం ఉంటున్నది. అయితే గత రాత్రి 2గంటల ప్రాంతంలో విద్యావతి అనారోగ్యంతో గుడిసెలోనే మృతి చెందింది. ఏమీ పాలుపోని కూతురు అశ్విని ఒక్కతే ఏడ్చు కుంటూ అక్కడ కూర్చుంది. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్, సిబ్బందికి చుట్టుపక్కల వారు సమాచారం అందించారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు కానీ, సిబ్బంది కానీ అటువైపు కన్నెత్తి చూడలేదు. వారికి తెలిసిన వారు అక్కడికి వచ్చి మున్సిపల్ కమిషనర్‌కు కాల్ చేసినా ఎత్తడం లేదని



తెలిపారు. మున్సిపల్ శవాన్ని తీసుకుపోయే వాహనం కూడా వారికి ఇవ్వలేదు. చివరకు చేసేది ఏమీ లేక పరిచయస్తులు అక్కడే ఆసుపత్రి ముందు ఉన్న అంబులెన్స్‌ను మాట్లాడుకొని హిందూ స్మశాన వాటికకు తీసుకువెళ్లారు. అక్కడ శవాన్ని పూడ్చి పెట్టేందుకు మున్సిపల్ జెసిబి కాకుండా స్థానికంగా ఉన్న ఒక జెసిబిని మాట్లాడుకొని గోతి తవ్వించారు. అనాధ శవాలు ఉంటే వాటిని పూర్తిగా స్మశాన వాటికకు తీసుకుపోయే బాధ్యత మున్సిపల్ అధికారుల మీద ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. మృతురాలి కూతురు శవం పక్కన కూర్చొని ఏడవటంతో దారినపోయే వారు కూడా కంటతడి పెట్టారు. మున్సిపల్ అధికారుల తీరు ఇంత దారుణమా అంటూ అక్కడికి వచ్చిన వారు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

అసంపూర్తిగా నిర్మాణాలు



- మధ్యలోనే నిలిచిన సదాశివపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ నిర్మాణ పనులు
- రూ.కోటి వ్యయంతో మొదలు పెట్టినా.. పూర్తికాని వైనం
- నిధుల కొరతతో నిలిచిపోయిన పనులు

నవతెలంగాణ-సదాశివ పేట

సదాశివపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. పై కప్పు దశ వరకే పనులు జరిగి ఆగిపో యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కోటి రూపాయల అంచనాతో నిర్మాణాన్ని చేపట్టారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో బిల్లులు రాకపోవడంతో నిర్మాణ పనులకు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. దాంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. గత ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన ప్రభుత్వ భవనాల నిర్మాణల పరిస్థితి ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని పలువురు మండి పడుతున్నారు.

ప్రస్తుతం ఉన్న ప్రజపరిషత్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ప్రజాప్రతినిధులు, ప్రజలు నిత్యం పెద్ద ఎత్తున వస్తుంటారు. అయితే కార్యాలయంలోకి నలుగురు కూడా వెళ్లలేని పరిస్థితి ఉన్నదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకెన్నాళ్లు ఇరుకిరుకు గదుల్లో ప్రజా సమస్యలను తీరుస్తారని మండిపడుతున్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం కోసం అనువైన హాల్ లేకపోవడం వల్ల సమావేశాలు ఇబ్బందిగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వెంటనే భవన నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కోటి రూపాయల అంచనా వ్యయంతో మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనం ప్రారంభించినా.. పై కప్పు పూర్తి చేయడానికే అంచనా వ్యయం సరిపోయిందన్నారు. అదేవిధంగా ప్రహరి గోడల నిర్మాణానికి రూ.85 లక్షల అంచనా వ్యయాన్ని పై అధికారులకు ప్రపోజల్ పంపామన్నారు. ప్రొసీడింగ్ ప్రపోజల్ సాంక్షన్ అవ్వగానే టెండర్లను పిలిచే పనులు ప్రారంభిస్తామన్నారు.

నవతెలంగాణ
మన తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 27 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-వెల్దుర్తి



పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ఆర్‌డీఓ జయచంద్రారెడ్డి పరిశీలించారు. అన్ని పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఆయా మండలాల తహసీల్దార్‌లు కృష్ణ, జ్ఞాన జ్యోతిలు ఆర్‌డీఓకు తెలిపారు. పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు సౌకర్యవం తంగా విద్యుత్ సౌకర్యం వంటి సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ఈ సౌకర్యాలను తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పరిశీలించి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్లకు సిబ్బంది ముందస్తుగా చేరుకోవాలన్నారు. వెల్దుర్తి మండలం వ్యాప్తంగా 341 పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు 20 మంది ఉన్నారు. మాసాయిపేట మండల మండల వ్యాప్తంగా పట్టభద్రులు 108, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 17 మంది ఉన్నట్లు వారు తెలిపారు.

లబ్ధిదారులకు ఎల్‌ఓసి అందజేత

- నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ ఎన్జీవోస్ కాలనీకి చెందిన సంజయ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం రూ.75 వేలకు సంబంధించిన ఎల్‌ఓసీ మంజూరైంది. అట్టి ఎల్‌ఓసిని బుధవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ వర్ధన్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పబ్బ మహేష్ గుప్త

రూ.5 వేలతో పాటు నిత్యావసర సరుకులు అందజేత
లింగోజీగూడ నిరాశ్రయులను ఆదుకున్న మహేష్ గుప్త
నవతెలంగాణ కథనానికి స్పందన



స్పందన

నవతెలంగాణ-శివ్వంపేట

గత నాలుగు రోజుల క్రితం మండలంలోని లింగోజీగూడ గ్రామంలో అగ్ని ప్రమాదంలో మాల ప్రభాకర్ నివాస పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. దీంతో "గుడిసె కాలిపోయి..కట్టు బట్టలే మిగిలాయి " అనే శీర్షికన ఈ నెల 25న 'నవతెలంగాణ'లో ప్రచురించిన కథనానికి మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త స్పందించారు. రూ. 5 వేలతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేసి గుడిసె కాలిపోయి నిలువ నీడ లేకుండా రోడ్డున పడిన లింగోజీగూడ నిరాశ్రయులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ప్రభాకర్ నివాస పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబానికి మరింత సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. ప్రమాద విషయం తెలుసుకుని బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన దాత పబ్బ మహేష్ గుప్తకు గ్రామస్తుల తరుపున బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగ్యారి యాదగిరి, ఎర్రోళ్ల కుమార్, శేఖర్, కంటాల సందీప్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ దేవతల ఉత్సవాలకు మరింత సహకారం

- మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో నిర్వహించే గ్రామ దేవతల ఉత్సవాలకు, జాతర మహోత్సవాలకు మరింత సహకారం అందజేస్తానని జెడ్పీ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట దుర్గమ్మ దేవాలయం వద్ద స్వర్గీయ పబ్బ అంజయ్య, రామమ్మ జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతుల సహకారంతో పబ్బ మహేష్ గుప్త ఒక లక్ష రూపాయలతో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్‌ను నిర్మింపజేశారు. ఈషెడ్‌ను ప్రారంభించిన సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి చల్లని దీవెనలతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానన్నారు. అమ్మవారి దయతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జాతర నిర్వాహకులు శాలువాలతో మహేష్ గుప్తను ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచులు బిస్కుంద అంజయ్య, బాసంపల్లి రామగౌడ్, పద్మ వెంకటేష్, నాయకులు వంజరి కొండల్, లస్కర్ నర్సిములు, ముయ్యడి సింహం, ముద్దగల్ల శ్రీనివాస్, పంబళ్ల సంతోష్, బాసంపల్లి కృష్ణగౌడ్, ముద్దగల్ల రాజు, దేవనబోయిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌టవర్ ఎక్కి యువకుని హల్చల్

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రానికి చెందిన కుష్ణి భరత్ కుమార్ బుధవారం ఉదయం సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్ చల్ చేశాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు భరత్ కుమార్‌తో మాట్లాడి టవర్ దిగేలా ఒప్పించారు. అనంతరం భరత్ కుమార్‌కు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. కౌన్సె లింగ్‌లో ఆత్మహత్య సమస్యలకు పరిష్కా రం కాదని, ప్రాణం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఏదైనా సమస్య ఉంటే కుటుంబ సభ్యులు, పెద్దలతో చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. మొత్తం మీద భరత్ కుమార్ కథ సుఖాంతం అవడంతో అందరు ఊపిరి పీల్చు కున్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు



నవతెలంగాణ-తూప్రాన్ :

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున అత్యంత మహిమాన్వితమైన శివాలయంలో శివుని అనుగ్రహం కోసం మహిళలు, భక్తులు రుద్రాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమ్రోగింది. భక్తులు ఉపవాస దీక్ష పారవశ్యంతో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తూప్రాన్‌లోని శివాలయం, మల్లిఖార్జున స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి. ఉపవాస దీక్షలు చేస్తున్న భక్తులు శివపార్వతుల దర్శనానికి క్యూ లైన్‌లో భారులు తీరారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయ ప్రధాన అర్చకులు వేదపండితులు మధు పంతులు మాట్లాడుతూ మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగలలో ఒకటన్నారు. భక్తులు శివాలమాలలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి ఖర్జూర పండ్లతో ఉపవాస దీక్షలను విరమింపజేశారు.

ఏడుపాయల కీర్తి ఎల్లలు దాటేలా జాతర నిర్వహించాలి

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-పాపన్నపేట



శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లిలో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు, ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తజనం



నవతెలంగాణ-వెల్దుర్తి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు శివాలయాల్లో బుధవారం భక్తులు తండుపతండాలుగా బయలుదేరి ఉపవాస దీక్షలు విరమించి శివలింగాలకు అభిషేకాలు చేశారు. పూలు పండ్లు సమర్పించుకొని ఉపవాస దీక్ష విరమించుకున్నారు. శివ భక్తులు శివనామ స్మరణతో ఆలయాలు పోటెత్తాయి మండల పరిధి బస్వాపూర్ పరిసరాల్లో స్వయంభు శ్రీ మల్లికార్జున దేవాలయంలో కుకునూరు గ్రామానికి చెందిన ఆగం రవీందర్ గౌడ్ ఉపవాస దీక్ష భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. బసవప్ప భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి మురళీ గౌడ్ సహకారం

ఇనవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నీటి ఎద్దడి నివారణకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళీ గౌడ్ ఆర్థిక సహకారాన్ని అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న మంచినీటి బోర్ నుంచి గ్రామంలోని పలు కాలనీలకు నీటి సరఫరా జరిగేది. అందులో ఉన్న బోర్ మోటారు ఊడిపోయి కిందికి పడిపోవడంతో గ్రామంలో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. బుధవారం విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళీ గౌడ్ తన స్వంతంగా ఖర్చులు భరించి బోరు మోటారును బయటకు తీయించి, మోటారును బాగుచేయించి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన బుర్ర మురళి గౌడ్‌ను పలువురు నాయకులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా మురళీ గౌడ్ మాట్లాడుతూ గ్రామానికి ఏదో ఒక రూపంలో సేవలందించాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను చేపడతానని మురళీ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పెద్దపులి సతీష్, బాసంపల్లి నర్సిములు, గొల్ల స్వామి, గుర్రాల బాలేష్, బుర్ర విజయ్ గౌడ్, మస్కురి కన్నయ్య, సంద్ర విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా శివరాత్రి పండగ

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మనోహరాబాద్ మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. భక్తితో ఒక్కపొద్దులను పట్టుకొని శివాలయాల్లో ప్రత్యేక పూజలను చేపట్టారు. మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలోని చల్మనాయ గుట్ట దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అలాగే లింగారెడ్డి పేట గ్రామంలో గల రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఇరు గ్రామాల్లోని దేవాలయాల వద్ద గురువారం ఉదయం జాతర ఉత్సవాలను చేపట్టి మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.



ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- దేవాలయాల్లో ఉపవాస దీక్షలు విడిచిన భక్తులు
- పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంతోపాటు వివిధ గ్రామాలలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు చేపట్టారు. అనంతరం బుధవారం సాయంత్రం ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల వద్దకు వెళ్లి ఉపవాస దీక్షలు విడిచారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రజలు శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి శివనామ స్మరణ చేస్తూ శివనామ స్మరణ చేస్తూ వివిధ రకాల పండ్లతో ఉపవాస దీక్షలు విడిచారు. ఉపవాస దీక్షలు ఉన్న భక్తులకు ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా పంచామృత అభిషేకం వితరణ చేశారు. అంతకు ముందు శ్రీధర్ గుప్తా శివాలయంలో శివలింగానికి పాలాభి షేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వీరప్ప స్వామి గురూజీ భక్తులు ఉన్నారు.



అభిమానుల మధ్య మహేష్ గుప్త జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శివ్వంపేట


జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త జన్మదిన వేడుకలు బుధవారం అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలు, గిరిజన తాండల నుంచి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు శివ్వంపేటకు తరలివచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పీఎంజీ యువసేన సభ్యులు భారీ గజమాలతో సన్మానించి, 46 కిలోల భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జన్మదినం సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు చేసిన మహేష్ గుప్త మగ్దుంపూర్ బేతని సంరక్షణాలయంలో విద్యార్థులకు పండ్లు, నిత్యావసర సరుకులను అందజేశారు. అంతకు ముందు గత విద్యా సంవత్సరం పదో తరగతి మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. యువకులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. శివ్వంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పబ్బ మహేష్ గుప్తను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.













నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గాదేవికి భక్తజనం నీరాజనాలు పలికారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గమాత ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయల జాతర మహోత్సవాలు అత్యంత ఘనంగా కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఏడుపాయల జాతర ఉత్సవాలను ప్రారంభించారు. బుధవారం ఉదయం దుర్గాదేవి ఆలయంలో మంగళ వాయిద్యం, అమ్మవారికి అభిషేకం, సుప్రభాత సేవ విశేష పూజలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ గర్భాలయంలోఅర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థీవ శర్మ, రాజశేఖర్, మురళీ ధర్, రాము శర్మ, ఉదయం అభిషేకం తదితర పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలను దుర్గా దేవి అమ్మవారికి వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. దుర్గా మాత అమ్మవారికి బంగారు కిరీటం, మెడలో వజ్ర వైడూర్యాలతో తయారుచేసిన ముత్యాలహారం ఇతరత్రా నగలు అమ్మవారికి ధరించారు. గర్భాలయంలో దుర్గామాత అమ్మవారు బంగారు హారాలతో దగదగలాడుతూ కోటి కాంతుల మధ్య అమ్మవారు భక్త జనావళికి దర్శనమిచ్చారు.

భక్తిపారవశ్యంలో భక్తులు

అమ్మవారికి భక్తుల కుంకుమార్చన తదితర విశేష పూజలు, ఆలయ పూజారులు, వేద బ్రాహ్మణులు పండితుల మంత్రోశ్చరణలతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంతో దద్దరిల్లాయి. ఏడుపాయలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వివిధ వాహనాల్లో భారీ ఎత్తున తరలివచ్చారు. రెండు మూడు రోజులపాటు భక్తులు ఉండేందుకు వీలుగా తట్ట బుట్ట వంట సామాగ్రి మేకలు, గొర్రెలు, కోళ్ళతో తరలివచ్చారు. ఏడుపాయల ప్రాంతంలో బండరాళ్ళ మధ్య చెట్లకింద విశాలమైన స్థలాల్లో టెంట్లు వేసుకుని గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు.

గుడారాలతో నిండి పోయిన ఏడుపాయల

గుడారాలతో ఏడుపాయల ప్రాంతమంతా ఇప్పుడు జనారణ్యంచే మహానగరంగా తలపిస్తుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఏడుపాయలకు చేరుకొని మంజీరా నదీ పాయల్లో చెక్ డ్యాములు, షవర్ బాత్ స్నాన ఘట్టాల వద్ద పుణ్య స్నానాలను ఆచరించారు. భక్తులు భక్తిప్రపత్తులతో దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులుక్యూలైన్లలో బారులు తీరారు.



సర్కస్‌లు, ఛాయా చిత్ర పప్రదర్శనలు

భక్తులకు త్రాగు నీరుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మొబైల్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. జాతరలో భక్తులను ఆలరించేందుకు బేబీ డాన్స్ సర్కస్లు తదితర ఛాయాచిత్ర ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి.



వివిధ శాఖల ప్రత్యేక శిబిరాలు

జాతరలో పోలీసులు భారీ బందోబస్తుతో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారు. రెవెన్యూ, వైద్య-ఆరోగ్యం, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్, అటవీశాఖ, అగ్నిమాపక, అబ్కారీ, ఫుడ్ సేఫ్టీ, డిపిఓ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది తదితర శాఖలు ఏడుపాయల జాతరలో క్యాంపులు ఏర్పాటు చేసుకొని భక్తులకు సేవలు అందిస్తున్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్,ఈవో చంద్రశేఖర్ జాతరలో నిరంతరం పర్యవేక్షించారు. జాతరలో స్వీట్, హెూటల్స్, బ్యాంగిల్ షాప్స్, కూల్ డ్రింక్స్ దుకాణలు, పెద్ద ఎత్తున బండారం షాప్స్ వెలిశాయి.

జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలకు దామరకుంట విద్యార్థి



నవతెలంగాణ-మర్కుక్

హైదరాబాద్ పట్టణం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 28న జరిగే జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలకు మర్కుక్ మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థి ఎస్.యశ్వంత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.వెంకటరాములు, జిల్లా సైన్స్ అధికారి కే. శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి, పాఠశాల బృందం అభినందనలు తెలియజేశారు. "ప్లాస్టిక్ పెట్ బాటిల్ నుంచి అతి తక్కువ ఖర్చుతో వ్యవసాయ క్షేత్రాలకు ఫెన్సింగ్" అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టు ద్వారా ఎంపిక అయినట్లు వారు తెలిపారు. మార్గదర్శకంగా వ్యవహరించిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు వై. చిన్న బ్రహ్మయ్యను, విద్యార్థి యశ్వంత్ ను అభినందించారు.

108 వాహనన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలో సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. వివిధ రకాల సంఘటనల్లో అందించే ప్రాథమిక చికిత్సపై అంబులెన్సులో వుండే పరికరాలు అవి ఏ సమయంలో బాధితులకు ఊపయోగిస్తారని మెడికల్ టెక్నీషియన్ మహేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రాథమిక చికిత్స అందించే సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు. జిల్లాలోనే అత్యుత్తమ సేవలు అందిస్తున్న కొండపాక సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ ఉన్నారు.

పండ్లు, పాలు పంపిణీ చేసిన కౌన్సిలర్



నవతెలంగాణ-సిద్దిపేట

మహాశివరాత్రి పర్వదిన సందర్భం గా పట్టణంలోని యోగి లింగేశ్వర దేవాలయం వద్ద భక్తులకు పండ్లను, పాలను 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ప్రజల బాధలను తొలగించి కోరికలు తీర్చాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పథకాల అమల్లో కాంగ్రెస్ విఫలం



నవతెలంగాణ-గజ్వేల్

సంక్షేమ పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ బీఆర్ఎస్ నాయకులు మద్ది నరేందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 15 నెలలు గడుస్తున్న ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతు భరోసా అమలు చేయండి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పల్లిలో రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని మున్సిపల్ 11 వార్డు మాజీ కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చాలామందికి వర్తింప చేయలేదని అన్నారు. రైతు భరోసా నైనా కనీసం గజ్వేల్ మున్సిపాలిటీలో రైతులందరికీ వర్తించేలా కృషి చేయాలన్నారు. మండలానికి ఒకటి రెండు గ్రామాలకు, మరికొందరికి అర ఎకరం, ఎకరం ఉన్నవారికి అక్కడక్కడ వేసినట్లు ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో రైతులను గుర్తించి పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

శివ పార్వతులు కళ్యాణోత్సవం పాల్గొన్న చెరుకు



నవతెలంగాణ-తొగుట

పరమ శివుడి ఆశీస్సులతో ప్రజలం తా సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజికార్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. బుధవారం మండల పరిధిలోని రాంపూ ర్ కోటి లింగేశ్వరా ఆలయంలో శ్రీ గురు మదవనంద స్వామి ఆధ్వర్యంలో జరిగిన శివ పర్వతుల కళ్యాణోత్సవం, విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ఆల యంలో ప్రత్యేక పూజ లు ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వా కులు వారి దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందరెడ్డి, కాంగ్రె స్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ చెరకు విజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

- మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు హైహ్మద్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానన్న ఆలోచన మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్‌కు రావడం ఎంతో సంతోషకరం. శివరాత్రి పండుగ రోజు అయిన ఎలాంటి ఆలోచన చేయకుండా రక్తం ఎమర్జెన్సీ అవసరం కావడంతో ఆర్‌వీఎం ఆసుపత్రిలో ఎమర్జెన్సీలో ఉన్న వ్యక్తికి హైమద్ రక్తదానం చేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో అహ్మద్ చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని ఆయన గుర్తు చేశారు. రక్తదానం అంటే ప్రాణదానం చేసినంత విలువని బాధితులు హైమద్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న బండారు రవి కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు ఆసరాగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ గౌడ్, వెంకటేశం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కుమార్, శాతం స్వామి, నరసింహారెడ్డి, కుమార్ గౌడ్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- కేవీఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కల్వకుంట్ల వంశీధర్ రావు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

పరమశివుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కేవీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామం లోని పురాతన శివాలయం పునరుద్ధరించి శివరాత్రి సందర్భంగా పాలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుంట్ల వంశీధర్ రావు మాట్లాడుతూ మహాశివుడు లోక రక్షకుడు కోరిన వరాలను ప్రసాదించే భోళా శంకరుడు రాష్ట్ర ప్రజలు కోరుకున్న కోరికలు తీర్చే అనూక రక్షకుడు అందరి బాధలను తీర్చాలని కోరారు.

గృహలక్ష్మి పరిధి దాటితే..మోతే..

- విద్యుత్తు పొదుపు చేస్తే.. ఫ్రీ బిల్లే..





నవతెలంగాణ-గజ్వేల్

వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు 200 విద్యుత్ యూనిట్లను ఉచితంగా ఇస్తుంది. మార్చి 2024 నుంచి ఈ పథకం అమల్లోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. వేసవికాలం అయినందున ఇంటిలో ఫ్యాన్లు, కూలర్స్, ఏసీలు అధికంగా వాడటం వల్ల గృహలక్ష్మి పథకం అవకాశం ఉండదు. 200 విద్యుత్ యూనిట్ల విద్యుత్ దాటిన బిల్లుల మోత మోగుతుంది. పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ అధికారులు, సిబ్బంది సూచనలు అందిస్తున్నారు. ప్రతి నెల మొదటి వారంలో 200 యూనిట్ల వినియోగించే గృహ వినియోగదారులను, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతిని అందిస్తుంది. ప్రతి నెల ఇంటికి వెళ్లి ప్రతి రీడింగ్‌ను కొట్టి జీరో బిల్లు అందిస్తుంది.

సిద్దిపేట జిల్లాలో..

సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలు ఉండగా, ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో మొత్తం 5.24 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో మూడు లక్షల పైగా గృహలకు సంబంధించిన ఉన్నాయి. జిల్లాలో ప్రతిరోజు పది మిలియన్ల యూనిట్లు వరకు విద్యుత్తు వినియోగం అవుతున్నట్లు అధికారుల పరిశీలనలో ఉంది.

విద్యుత్తు ఆదాగా వినియోగం కావాలంటే..

గృహ జ్యోతి పథకం ద్వారా విద్యుత్తు 200 యూనిట్లు మాత్రమే వాడుకోవాలంటే ఎల్ఈడీ బల్బులు, అయితే వీటికి ఫైవ్ స్టార్ గుర్తు ఉంటే తక్కువగా విద్యుత్తు కాలుతుంది. ప్రతి ఇంటిలో విద్యుత్తు ఆదా చేసే కెపాసిటీలరలను బిగించుకోవాలి. విద్యుత్తు అవసరం లేనప్పుడు ప్లగ్గులు తీసివేయాలి. కంప్యూటర్లు ఆఫ్ చేయాలి. దీని ద్వారా పొదుపు చేసే అవకాశం ఉంది. జిల్లాలో సుమారు 8 నెలల్లో రూ.53 కోట్ల రాయితీని ప్రభుత్వం అందించింది. గృహజ్యోతి పథకం కింద గత ఏడాది మార్చి నుండి మొన్నటి వరకు ప్రతినెలా 75శాతం మంది విద్యుత్ ఉచితంగా అందిస్తున్నారు. ఒక లక్ష 95 వేల మంది లబ్ధిదారులు ఈ పథకం జిల్లాలో వినియోగం చేసుకుంటున్నారు.

70 యూనిట్లే వాడుతున్నాం..



ప్రతి నెల విద్యుత్తును పొదుపుగా వాడుకుంటున్నాం. ఏడాదికాలంగా ప్రతి నెల 70 యూనిట్ల విద్యుత్తును వాడుకుంటున్నాం. ఇంటిలో రెండు ఫ్యాన్లు మాత్రమే ఉన్నాయి. నాలుగు బల్బులు ఉన్నాయి. సమయం బట్టి వాటిని వాడుకుంటాం. ఈ పథకం రాకముందు చాలా విద్యుత్ బిల్లు వచ్చింది. ప్రభుత్వం ఈ పథకం తీసుకురావడంతో కొంత మేలు జరిగింది.

వినియోగదారు పెద్దింటి భాగ్యలక్ష్మి
-ముత్రాజ్ పల్లి. గజ్వేల్ మున్సిపాలిటీ.

ఎండలు కొట్టిన.. గంతేవాడతం.



ఎండలు కొట్టిన 100 యూనిట్లే వాడుతున్నా మూడు ఫ్యాన్లు ఉన్నాయి. మూడు బల్బులు ఉన్నాయి. పొదుపుగా వాడుతున్నాం. ఏడాదికాలంగా 100 యూనిట్ల సరిపోతుంది. అంతకుముందు బాగానే వాడుకున్నాం. ఉచిత విద్యుత్ వినియోగం చేసుకుంటున్నాం.

-సుశీల. మీనాజ్ పేట్. వర్గల్ మండలం.

శివరాత్రి పూజల్లో పాల్గొన్న హరీశ్‌రావు



నవతెలంగాణ-నంగునూరు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నంగునూరు మండలం ఖాతా గ్రామంలోని సుప్రసిద్ధ మహిమాన్విత పుణ్య క్షేత్రం మహాదేవుని స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్ట పైకి నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డు మార్గాన్ని హరీశ్ రావు ప్రారంభించారు. అదే విధంగా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో వెలసియున్న శివాల యంలో స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్ర మంలోమాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,పీఏసీఎస్ చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిద్దిపేట

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆ పరమ శివుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి దయతో, కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్ల తొక్కుతున్నాయన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయన్న గారి సుందర్, దేవాలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో చిన్నారుల ఆరోగ్యం పదిలం

- తల్లిపాలే శ్రేష్టకరం



నవతెలంగాణ-గజ్వేల్

చిన్నారులకు జన్మనిచ్చే తల్లులు సకాలంలో తల్లి పాలు పట్టితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టకరం. అంగన్వాడీ సెంటర్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా శ్రద్ధ వహిస్తున్నాం అంటూ గజ్వేల్ ప్రాజెక్టు సీడీపీఓ సరితతో నవతెలంగాణ ముఖాముఖి

నవతెలంగాణ: అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులపై శ్రద్ధ తీసుకుంటున్నారా..?

సీడీపీఓ: గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పౌష్టికాహారం అందిస్తున్నాం. పౌష్టికాహారం పిల్లలకు ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.

నవతెలంగాణ: పౌష్టికారమంటే ఏమిటి..?

సీడీపీఓ: పౌష్టికాహారంలో చిన్నారులకు కావలసిన ప్రోటీన్స్ ఉంటాయి. అదేవిధంగా బాలామృతం, కూరా కురే, పాలు, గుడ్లు, మీల్స్ అందిస్తున్నాం.. వీటి ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారు. అదేవిధంగా తల్లిపాలు పుట్టగానే పట్టిస్తే పసిపాప ఆరోగ్యంగా ఎదిగే అవకాశం ఉంటుంది. తల్లిపాలు ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.

నవతెలంగాణ: గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి..?

సీడీపీఓ: ప్రాజెక్టు పరిధిలో 275 కేంద్రాలు ఉండగా ఇందులో 247 మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారు. అదేవిధంగా 201 ఆయలు పనిచేస్తున్నారు.

నవతెలంగాణ: ప్రాజెక్టు పరిధిలో ఎన్ని టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయి..?

సీడీపీఓ: గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలో 28 టీచర్ల పోస్టులు ఖాళీ ఉండగా 74 ఆయలు కాళీ పోస్టులు ఉన్నాయి. అదేవిధంగా అద్దె భవనంలో 20 అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతుండగా మిగతా వాటికి ప్రభుత్వ భవనాలు ఉన్నాయి.

నవతెలంగాణ: అంగన్వాడి టీచర్ విద్యార్హత ఎంత..?

సీడీపీఓ: అంగన్వాడీ టీచర్‌కు ఇంటర్ చదివి ఉండాలి. అదేవిధంగా ఆయకు 10వ తరగతి వరకు ఉండాలి. విద్యను బట్టి ప్రభుత్వం వారిని ఎంపిక చేస్తుంది.

నవతెలంగాణ: అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా..?

సీడీపీఓ: అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు అందుబాటులో ఉంది. విద్యుత్ ఉంది. చాలా చోట్ల ఫ్యాన్లు ఉన్నాయి. మరుగుదొడ్లు, మూత్రశాలలో కూడా ఉన్నాయి. ఎక్కడ ఎలాంటి లోటు పాటు లేదు.

నవతెలంగాణ: ప్రాజెక్టు పరిధిలో మండలాల వారీగా ఎంత మంది విద్యార్థులు ఉన్నారు..?

సీడీపీఓ: ప్రాజెక్టు పరిధిలో ఏడు మండలాలు ఉండగా గజ్వేల్ మండలంలో మూడు ఏండ్ల నుంచి ఏడు ఏండ్లు వారు 2890 విద్యార్థులు, ప్రీ స్కూల్ విద్యార్థులు 1329, జగదేవ్పూర్ మండలంలో 1173 , ప్రీ స్కూల్ విద్యార్థులు 517, మర్కుక మండలంలో 881, ప్రీ స్కూల్ విద్యార్థులు 384. ములుగు మండలంలో 1377, ప్రీ స్కూల్ విద్యార్థులు 470. రాయపోల్ మండలంలో 911, ప్రీ స్కూల్ పిల్లలు 530. వర్గల్ మండలంలో 1386, ప్రీ స్కూల్ 639. గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలో 8618 విద్యార్థులు, ప్రీ స్కూల్ విద్యార్థులు 3769 ఉన్నారు.

నవతెలంగాణ: ప్రాజెక్టు పరిధిలో సిబ్బంది ఎంతమంది ఉన్నారు..?

సీడీపీఓ: ప్రాజెక్టు పరిధిలో ఒక సీడీపీఓ, 11 మంది సూపర్వైజర్లు, సీనియర్ అసిస్టెంట్ ఒకరు, జూనియర్ అసిస్టెంట్ ఒకరు ఉన్నారు.

వైభవోపేతంగా మహా శివరాత్రి వేడుకలు















నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలోని పలు గ్రామాల శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మర్పడగ విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల రెండో రోజు బుధవారం ఉదయం నుంచి అభిషేకాల కోసం భక్తులు బారులు తీరారు. క్షేత నిర్వాహకులు చెప్పెల హరనాథ్ శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. కొండపాక రుద్రేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ట్రస్ట్ కార్యదర్శి మరుమాముల వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం నుంచే భక్తులు బారులు తీరి రుద్రేశ్వరునికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో రుద్రేశ్వరాల ట్రస్ట్ చైర్మన్ అనంతల శ్యామ్ మోహన్,ట్రస్ట్ ప్రతినిధులు రేణికింది బాలయ్య కనకరాములు తదితరులు పాల్గొన్నారు. కొండపాక శివారులో గల అష్టాదశ శక్తిపీఠ దేవాలయంలో శివరాత్రి వేడుకలు జరిగా అలాగే మండలంలోని దుద్దెడ స్వయంభూ శంభు దేవాలయంలో సిరిసినగండ్ల , బందారం గ్రామాల శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు.

నవతెలంగాణ-నంగునూరు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నంగునూరు మండలం వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. నంగునూరు, సిద్దన్నపేట, మగ్దుంపూర్, నర్మెట, మైసంపల్లి, కోనాయిపల్లి, రాజగోపాల్ పేట,పాలమాకుల, ముండ్రాయి, బద్దిపడగ, అక్కెనపల్లి, ఘణపూర్, గట్ల మల్యాల, ఖాతా తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సాయంత్రం ఒగ్గుకథ, హరికథలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పురోహితులు, మాజీ, తాజా ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్ శివాలయంలో మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డిలు వేరువేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం పార్థివేశ్వర స్వామికి అభిషేకం లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఇక్కడ పుట్టు లింగం ఉండడం, ప్రజ్ఞాపూర్ కు పాండ వులు వచ్చి మర్రి చెట్టుకింద సేదతీరడం అనేది అనాదిగా వింటున్న మాటన్నారు. దానిని ఇప్పటికి పాండవుల మర్రి అని పురాణాలూ, పెద్దలు చెప్తూ వుంటారన్నారు.సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య ముదిరాజ్, గుం టుకు రాజు, మన్నే వెంకటేష్ , ఎలా వెంకటేష్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాల్లో మహాశివరాత్రి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట, మండలంలోని బెక్కల్, గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. మద్దూరు, మండల కేంద్రంలోని రామాలయంలో ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య, ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు అదేవిధంగా ధర్మారం, గ్రామంలో మాజీ సర్పంచ్ అర్ధనారీశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఊట్ల రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-మర్కుక్

శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని దామరకుంట, మర్కుక్, కర్కపట్ల, పాములపర్తి, తదితర గ్రామాల్లో శివ, మల్లన్న, రామలింగేశ్వర, ఉమామహేశ్వర అలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సన్నపేటలో గల మల్లన్న దేవాలయంలో మర్కుక్ మాజీ జడ్పీటీసీ దంపతులు యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల మాజీ సర్పంచులు కానుగంటి మాదవి రాజిరెడ్డి,అచ్చంగారి భాస్కర్, లక్ష్మీ రాములు గౌడ్, తదితరులున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి పండుగ ఉపవాస దీక్షల వాసులకు పానీయాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యాదాద్రి, కొమురవెల్లి మల్లన్న ఆలయం, నాచగిరి దేవస్థానం అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఉన్న దేవాలయాల విషయంలో తాను శ్రద్ధ వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, భాస్కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులున్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ఆలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయాల వద్ద వేకువజామునుండే పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అభిషేకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్యవచనం, స్వయంభూ శంభులింగేశ్వర స్వామి మహన్యాస పూర్వకమున పంచామృతంతో రుద్రాభిషేకం, గోమాత పూజ, ఉత్సవ మూర్తులకు స్థానిక చెరువులో మంగళస్నానం, శివ సహస్ర నామార్చన, బిల్వపత్రార్చన, మంగళహారతి, భక్తులకు తీర్థప్రసాదల వితరణ, గ్రామదేవతలకు పూజలు, ఆరాధన, స్వామి వారు ఎదుర్కోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

28న సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

-జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశా లల్లో ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి ప్రధానోపా ధ్యాయులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, సైన్స్ సెమినార్, సైన్స్ పుస్తక ప్రదర్శన, సైన్స్ పరికరాలు, సైన్స్ ప్రయోగాలు, సైన్స్ అభ్యసన సామాగ్రి, ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలతో ఉపన్యాసాలు, విజ్ఞానమేలాలు ఏర్పాటు చేయాలని కోరారు. వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ 9849699382 నంబర్ సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మై భారత్ నెహ్రూ యువ కేంద్ర ఉత్సవం



నవతెలంగాణ-సిద్ధిపేట

మై భారత్ నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట జిల్లా యువ ఉత్సవ్ 2024-25 వారు నిర్వహించిన పంచప్రాన్ పోటీలలో మాడ్యులస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని విపంచి కళానిలయంలో భారత యువ మంత్రిత్వ శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ పోటీల్లో పంచప్రాన్ అన్ని విభాగాల్లో విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. యంగ్ పోయెట్ విభాగం ఏ అఖిలేష్ ద్వితీయ స్థానం రూ.1500 నగదు, కల్చరల్ విభాగంలో ద్వితీయ స్థానం రూ.5వేల నగదు బహుమతులను అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, ఇంచార్జి అల్లాబక్షు, కల్చరల్ మాస్టర్ చిగురు క్రాంతి కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయి

-తొగుట సీఐ ఎస్కే లతీఫ్



నవతెలంగాణ-తొగుట

మనసిక ఉల్లాసానికి క్రీడాలు ఎంతో తోడ్పడతాయని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా మాజీ ఎంపీటీసి వేల్పుల స్వామి ముదిరాజ్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదిగా క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ టోర్నమెంట్లో 8 టీములు వారు పాల్గొన్నారు. మొదటి బహుమతి గా రూ. 10 వేలు, ద్వితీయ బహుమతికి రూ. 5 వెలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఆటల్లో, చదువులో రాణించా లని కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని చౌటకుంట తాండలో యువసేన యూత్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి సారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం భూక్య గణేష్ నాయక్ రెండు జట్లకు టి షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు జాన్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ మాలోతు నరసింహ, భూక్య వెంకటేష్, రాజు మాలోతు శంకర్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం..

-కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామంలో శ్రీ కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పండుగ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు వైభోవపేతంగా బుధవారం నిర్వహించారు. ఆలయ ఆవరణంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవం కన్నులపండువగా..వేదాలతో కమనీయంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకున్నారు. అనంతరం కల్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు..

మండలంలోని అయా గ్రామాల్లోని ప్రజలు మహా శివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఏకశిల గుట్టపై పంచాయతీ శివాలయం, బురుజు వద్ద శివాలయం, గుండారం, తోటపల్లి గ్రామాల్లోని పురాతన శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మహా శివరాత్రి వేడుకలను నిర్వహించుకున్నారు.

ఏడుపాలయ వనదుర్గా భవాని మాత దర్శనం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన ఏడుపాలయ వనదుర్గా భవాని మాతను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య వారి కుటుంబ సమేతంగా ఏడుపాయల దుర్గామాతను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఉండాలని దుర్గామాతను కోరుతూ మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట సతీమణి బొంపల్లి మాజీ సర్పంచ్ భాగ్యమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



అధికారుల జాడ ఎక్కడ..?





- పత్తాలేని ప్రత్యేక అధికారులు
- ప్రత్యేక సమావేశమైతే తప్ప గ్రామానికి వెళ్లని వైనం
- మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్త
- సందర్శనే లేదు.. సమస్యలు ఎలా పరిష్కారం..
- గ్రామ సమస్యలను పట్టించుకునే వారెవరు..?
- సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు

సర్పంచ్, ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను గ్రామాల్లో నియమించినప్పటికి వారు సకాలంలో రాకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాదికాలంగా ప్రత్యేక అధికారులు గ్రామాల సందర్శన లేక ఏక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. ప్రతి సమస్యకు సర్పంచులతో చెప్పుకొనే గ్రామస్తులు ప్రత్యేక అధికారుల కోసం గ్రామాల్లో వేచి చూసినప్పటికీ అధికారులు రాక సమస్యలు చెప్పుకొనే పరిస్థితి లేక ప్రజలు అయోమయంలో ఉన్నారు. దీంతో ప్రజలు తమ బాధలను ఎవరికి చెప్పుకోవలో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచ్ హెూదాలో ఉన్న ప్రత్యేక అధికారులకు తమ గోడు చెప్పుకొనేందుకు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో లేక సమస్యలతో సతమతమవుతున్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్


జిల్లా అధికారుల ఆజామాషి లేకపోవడం, జిల్లా అధికారులు సైతం గ్రామాలలో సందర్శించకపోవడం, గ్రామాల ఇబ్బందులు తెలుసుకోకపోవడంతో ప్రజా ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రామాల్లో పాలన కుంటుపడుతుంది. హుస్నాబాద్ మండలంలో 17 గ్రామపంచాయతీలు, 40 వేల పైగా జనాభా ఉన్నారు. ఒక్క గ్రామానికి మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులను వివిధ శాఖల నుంచి ప్రత్యేక అధికారులుగా నియమించారు. దీంతో తాము పనిచేసే శాఖ పనులకే సమయం కేటాయిస్తూ ప్రత్యేక అధికారి పనులను చేయలేక పోతున్నారు. కనీసం ఒక ప్రత్యేక అధికారి గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం గ్రామానికి వెళ్లిన పాపానపోలేదు. గ్రామంలో ఇంటి పన్ను, నల్ల బిల్లుల చెల్లింపులు, మురికి కలవల నిర్వహణ, తాగునీటి సమస్య, వీధిలైట్లు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ, శానిటేషన్, చెత్త తొలగింపు, ఉపాధి హామీ పనుల తనిఖీ, ప్రభుత్వం చేపట్టే పథకాల నిర్వహణ, గ్రామ అభివృద్ధి పనులు, గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ సమస్య లేకుండా చూడాల్సి ఉన్నప్పటికీ గ్రామసభ, ప్రత్యేక మీటింగ్ అయితే తప్ప గ్రామానికి వెళ్లడం లేదు. అవసరమైతే బిల్లుల చెల్లింపులకు ప్రత్యేక అధికారి వద్దకే వెళ్తున్నట్లు సమాచారం.



ఎక్కడి పని అక్కడే..

ప్రత్యేక అధికారుల పనితీరుతో గ్రామాలలోని మురికి కాలువలు నిర్వహణ లేక చెత్త పేరుకు పోయింది. నెలల తరబడి చెత్త తొలగింపు లేక దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో గ్రామాలలో వ్యాధులు పెరిగిపోయే పరిస్థితి నెలకొంది. గ్రామస్తులు అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం కావడంతో ఇప్పుడిప్పుడే తాగునీటి సమస్యలు ప్రారంభం అవుతున్నాయి. అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టకుంటే తాగునీటి సమస్యలు కూడా తప్పేటట్లు లేవు. గ్రామాలలో ప్రత్యేక అధికారుల సందర్శనే లేదు సమస్యలు ఏలా పరిష్కరిస్తారని ప్రజల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం చేసే విధంగా అధికారులతో పని చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ఎన్నికలు నిర్వహించి సర్పంచ్, ఎంపీటీసీలను ఎన్నుకుంటే సమస్యలు ఉండేవి కాదని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి గ్రామాల్లో పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరుతున్నారు.

సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదు



గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయి కానీ పట్టించుకునే అధికారులే లేరు. ప్రత్యేక అధికారి ఎప్పుడు వస్తాడో రాడో తెలియదు. మురికి కాలువల్లో చెత్త చెదారంతో నిండిపోయిందని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. నెలలు గడిచిన మురికి కాలువను శుభ్రం చేయక జ్వరాల బారిన పడుతున్నాం. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి అధికారులను నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించడం లేదు. గ్రామ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఉన్నత అధికారులు స్పందించి గ్రామ సమస్యలను పరిశీలించి ప్రత్యేక చర్యలు చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.

-గద్ద మహేందర్ గాంధీనగర్

అంబేద్కర్ పేరుతో దందా చేస్తున్న నాయకులు

- తెలంగాణ అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధి తూముల సదానందం..!



నవతెలంగాణ-అక్కన్నపేట

భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేయాల్సిన కొంతమంది సంఘం నాయకులు స్వార్థ రాజకీయాలకు లోనై అంబేడ్కర్ వాదాన్ని బలహీనపరచడం సిగ్గుచేటని తెలంగాణ అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధి తూముల సదానందం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాల్సిన సంఘంలో పనిచేస్తున్న వ్యక్తులు సంఘాన్ని బలహీనపరిచి సంఘం పేరు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొని బహుజనుల ఐక్యత వర్ధిల్లాలంటూ కుంటి సాకులు చెబుతూ ఎన్నికల సమయంలో అగ్రవర్ణా లకు మద్దతు తెలపడం అవివేకానికి నిదర్శనమ న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఐక్యతను కూడగట్టి బహుజ న రాజ్యాధికారం దిశగా పనిచేయాల్సిన నాయకు లు దందా లు చేయడం మానుకోవా లని ఘాటుగా విమర్శించారు. మహనీయుల పేరట వసూళ్ల దందా చేయడం మానుకో వాలని హెచ్చరిం చారు. మేక వన్నె పులిలా దళిత నాయకు లు వ్యవహరించడం బాధాకర మన్నారు. అంబేద్క ర్ సిద్ధాం తం ప్రకారం బహుజనులకు మద్దతు తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికలవేళ అగ్రవర్ణాల పాట పాడి ఎన్నికల అనంతరం బహుజన సిద్ధాంతాన్ని ఎత్తుకోవ డం ఇకనైనా మానుకోవాలని సదానందం ఆగ్రహం వ్యక్తం చేశారు.

టార్గెట్ల పేరుతో ఫైన్ల పన్నం



- ఊరు నుంచి బయటికి వెళ్లాలంటే పోలీసులతో భయం
- బాయి కాడికి వెళ్లిన ఫైన్లు వేస్తున్నారు
- రైతులనే టార్గెట్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-మిరుదొడ్డి: పోలీసులు ప్రజల వద్ద ఫైన్లు అధికంగా వసూలు చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు వ్యవసాయ పొలాలకు వద్ద వెళ్లే రైతుల ను ప్రత్యేకంగా టార్గెట్ చేసుకున్నారు పోలీసులు. గ్రామంలో వ్యవసాయ పొలాల వద్ద వెళ్లకుండా సాయంత్రం కాగానే ఫైన్లు విధిస్తూనే ఉన్నారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో వ్యవసాయ పొలం నుంచి ఇంటికి వచ్చే సమయంలో రోడ్డుపై ఉండడంతో రైతులు, వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రోజురోజు తప్పనిసరిగా రోడ్డుపైన ఫైన్లు వేస్తూ ఉంటే బయటకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది గురవుతున్నారు. గ్రామం నుంచి వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లకుండా డ్రంక్ డ్రైవ్ పేరుతో ప్రతిరోజు ప్రజలను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. మేము వ్యవసాయ పొలాల వద్దకు వెళ్తున్నాము మాక్కూడా ఫైన్లు వేస్తారా అని రైతులు వాపోయిన కూడా మాకేం సంబంధం లేదు అంటూ పోలీసులు అంటున్నారని, టార్గెట్ పూర్తి కావాలి మాకు టార్గెట్ ఉంది అని రోడ్డుపైన వెళ్లే రైతుల బండ్లకు ఫైన్లు విధిస్తూనే ఉన్నారని రైతులు ఆవేదన చేందారు. ప్రయాణికులపై వేసే ఫైన్‌లు తక్కువ రైతులపై వేసే ఫైన్ ఎక్కువగా ఇలాంటి సంఘటనలు మిరుదొడ్డి మండలంలో కనబడుతూనే ఉన్నాయి. లింగుపల్లి చెప్యాలా మీరు దొడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎక్కువగా పోలీసులు సోదాలు చేస్తున్నారు. రైతులపై ఫైన్ విధించవద్దని రైతులు ఎన్ని సార్లు తెలిపిన కూడా పోలీసులు పట్టించుకోవడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- పోస్టు కార్డుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి వినతి
- ఉద్యమ కారులు ఫోరం నాయకులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 6 గ్యారంటీల్లో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం నాయకులు గడిపే మల్లేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులను పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 250 గజాల ఇంటి స్థలం తోపాటు ప్రతి నెల రూ.25వేల పెన్షన్, ఆర్టిసి బస్ రైల్‌లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ప్రతి ఉద్యమకారుడికి అండగా నిలవాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గత ఎన్నికల్లో భాగం గా మేనిఫెస్టోలో పెట్టిన విధంగా విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం హుస్నా బాద్ నియోజకవర్గ కన్వీనర్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షు లు అయిలేని సంజీవరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అంకుషావలి తదితరులు పాల్గొన్నారు.

అడ్డు తొలగించుకోవాలని అంతమొందించాడు

- మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు
- అటవీ ప్రాంతంలో మహిళ దారుణ హత్య

నవతెలంగాణ-వర్గల్

అక్రమ సంబంధం అడ్డు తొలగించుకోవాలని ఓ మహిళను దారుణ హత్య చేసిన సంఘటన మండలంలోని అనంతగిరి పల్లి గ్రామంలో జరిగింది. గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వర్గల్ మండలంలోని అనంతగిరి పల్లి గ్రామానికి చెందిన దార యాదమ్మ (40) కనిపించడంలేదని ఈ నెల 15న వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా మంగళవారం అనంతగిరి పల్లి గ్రామానికి చెందిన బండ్ల చిన్న లక్ష్మయ్య (39) ను విచారించగా గత సంవత్సర కాలంగా మృతురాలితో పరిచయం ఉందని, ఇరువురు పలుమార్లు శారీరకంగా కలిసారని తెలిపారు. మృతురాలు కొద్దీ రోజులుగా తనను వివాహం చేసుకోవాలని వేధించడంతో ఎలాగైనా తన అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకొని ఈ నెల 15వ రోజున మృతురాలిని కోమటి బండ అటవీ ప్రాంతంలో ఇద్దరు కల్లు తాగగా యాదమ్మ తగిన కల్లులో పురుగుల మందు కలిపి తాగించాడు, తరువాత తనని క్రిందపడి చీరతో మెడకు ఉరివేసి అంతమొందించాడు. మృత రాలు యాదమ్మ షెడ్యూల్ కులాలకు చెందినవారు కావున లక్ష్మయ్య పై హత్య నేరము, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమో దు చేసి రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



నాటక కళకు ప్రాణం పోస్తున్న టీచర్

- వెండితెర, బుల్లి తెరలపై నటుడిగా రాణింపు
- 15 ఉత్తమ జ్యూరీ అవార్డులతో ఉత్తమ నటుడిగా గుర్తింపు.
- డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ లలో నట ప్రతిభ
- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో గుర్తింపు





నవతెలంగాణ-నంగునూరు

చాలామంది ఉద్యోగస్తులు సెలవు దొరికితే భార్యా పిల్లలతో సరదాగా గడుపుతూ కాలక్షేపం చేస్తుంటారు. ఇందుకు విరుద్ధంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దేవులపల్లి గిరిబాబు తనకు ఇష్టమైన నటనతో కనుమరుగు అవుతున్న నాటక కళకు ప్రాణం పోస్తున్నాడు. కొమురవెల్లి మండల కేంద్రం గురువన్నపేట ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న దేవులపల్లి గిరిబాబు ఓవైపు ఉపాధ్యాయుడిగా బాధ్యతతో విధులను నిర్వహిస్తూనే రంగస్థలంపై నవరసాలు పలికిస్తున్నాడు. సమాజంలో మనుషులను పట్టి పీడిస్తున్న సామాజిక అంశాలను ఇతివృత్తాలుగా మలిచి నిర్మిస్తున్న నాటకాలలో నటిస్తూ సమాజాన్ని తన వంతు కృషిగా చైతన్య పరుస్తున్నాడు.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన దేవులపల్లి రాజారాం, లక్ష్మి దంపతుల చిన్న కుమారుడైన గిరిబాబు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఎం ఏ (జాగ్రఫీ) చదివి, బీఈడీ పూర్తి చేశారు. చిన్ననాటి నుండి చదువుతో పాటు నటన పట్ల ఆసక్తి పెంచుకున్నాడు. బీఈడీ పూర్తి చేశాక హైదరాబాదులోని నిజాం కళాశాలలో థియేటర్ ఆర్ట్స్ కోర్సులో పీజీ చదివాడు. నాటకాలు వేస్తూనే డీఎస్సీ కి ప్రిపేర్ అయి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాడు.

నటనపై మక్కువ...

ప్రభుత్వ ఉద్యోగం సాధించినా.. నటనపై మక్కువ పోలేదు. విధిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సెలవు రోజుల్లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో ప్రభుత్వం నిర్వహించే నంది నాటకోత్సవాలు, తెలంగాణ భాష సంస్కృతిక శాఖకు చెందిన "తెర", గోవాడ క్రియేషన్స్ తో పాటు వివిధ నాటక పరిషత్తులు నిర్వహించే నాటక ప్రదర్శనలలో పాల్గొంటున్నారు. రాజగృహప్రవేశం (అంబేద్కర్ జీవిత చరిత్ర), యజ్ఞం(తెలంగాణ ఉద్యమ నేపథ్యం), నిశి వంటి 25 పైగా నాటకాలను 100కు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. సుమారు 20 రేడియో నాటికల్లో బీ గ్రేడ్ ఆర్టిస్టుగా నటించి మెప్పించారు.

అవార్డులు..ప్రశంసలు..



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వివిధ నాటక పరిషత్తులు నిర్వహించిన నాటక పోటీలలో 15 ఉత్తమ జ్యూరీ అవార్డులను అందుకున్నారు. పోలుదాసు శ్రీనివాసం రావు దర్శకత్వంలో ప్రదర్శించిన "నిశి" నాటికలో 'ఆకాశ్' అనే పాత్రకు రెండుసార్లు ఉత్తమ జ్యూరీ అవార్డును అందుకున్నారు. ఎస్సీఈఆర్టీ సంచాలకుడు గాజర్ల రమేశ్ రచించిన "ఓడి పోనీయకు మీ ఓటు ను"అనే పాట అక్కడి విద్యార్థులతో కలిసి నృత్యంకు అభినందించారు. 2024 లో సిద్దిపేట జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అదుకున్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని, వారి అభ్యున్నతికి కృషి చేయడం ఉపాధ్యాయునిగా తనకు దొరికిన అదృష్టంగా భావిస్తున్నట్లు దేవులపల్లి గిరిబాబు వివరించారు.

పలు మండలాల్లో వైభవంగా శివరాత్రి వేడుకలు





నవతెలంగాణ-వర్గల్

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజున శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, లక్ష బిల్వార్చన, పుష్ప పూజ, స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని మిరుదొడ్డి అక్బర్ పేట-భూంపల్లితో పాటు పలు గ్రామాల్లో ముక్కోటి శివరాత్రి సందర్భంగా గ్రామాల్లో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పూజలో గ్రామాల్లోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉపవాసాలు తోపాటు దేవాలయాల వద్ద రకరకాల దీపాలు వెలిగిస్తూ భక్తులు వారి మొక్కులను తీర్చుకున్నారు. అక్బర్ పేట-భూంపల్లి మండలం మోతే గ్రామంలో శివాలయం వద్ద బండ్లకు ఊరికి ఎప్పుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ప్రజాప్రతితులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవాలయాలలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం లాగే నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయాలను విద్యుత్కాంతి దీపాలతో రంగురంగులతో సుందరంగా వైభవంగా తీర్చిదిద్దారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో పార్థివేశ్వర దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు గణపతి పూజ, కలశ స్థాపన, దీక్షాధారణ, వాస్తు పూజ, నవగ్రహ పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, పంచామృత రుద్రాభిషేకం, హారతి, పుష్ప అర్చన, ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి 9:00 గంటలకు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తారు. అలాగే రామారం గ్రామంలో మహా దేవాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు.

